

'ఆర్‌బికె'లపై తప్పుడు ప్రచారం : కాకాణి

ప్రజాశక్తి-నెల్లూరు

రైతు భరోసా కేంద్రాలపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని, వ్యవసాయంపై ఎల్లో మీడియాలో తప్పుడు రాతలు రాయడం సరికాదని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని వ్యవసాయ శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నాలుగు సార్లు సోమిరెడ్డికి ఓటు ద్వారా ప్రజలు బుద్ధి చెప్పినా మార్పు రాలేదన్నారు. 2024 ఎన్నికల్లో జగన్ విజయం సాధించి ముఖ్యమంత్రి కావడం ఖాయని వ్యాఖ్యానించారు.

మాట్లాడుతున్న మంత్రి కాకాణి

'ఖరీఫ్' సాగు ఖతం..!

వర్షాభావంతో సాగుకు నోచుకోక ఖాళీగా ఉన్న భూములు

- ముఖం చాటేసిన వర్షాలు
- సాగుకి నోచని భూములు
- తీవ్ర వర్షాభావంతో డివిజన్‌లో రూ. 10 కోట్ల నష్టం
- కరువు ప్రాంతంగా ప్రకటించాలి : సిపిఎం

ప్రజాశక్తి-కందుకూరు

వర్షాభావం ఖరీఫ్ సీజన్‌ను ముంచేసింది. వ్యవసాయ శాఖ కందుకూరు సబ్ డివిజన్‌లో నాలుగు నెలలుగా తగినంత వర్షాలు కురవలేదు. జూన్ ,జూలై, ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో కురిసే వర్షాలే ఖరీఫ్ సీజన్‌లోని పంటలకు ప్రాణాధారం. అయితే ఈసారి లోటు వర్షా పాతమే నమోదైంది. గత నాలుగు నెలల్లో 37శాతం లోటు వర్షపాతం నమోదైందని వ్యవసాయ శాఖ అధికారులు లెక్కలు వేశారు. జూన్ నెలలో ఎండలు మండిపోయాయి. సాధారణ చినుకులు మాత్రమే పడ్డాయి. దీంతో ఖరీఫ్ పంటలు సాగు కాలేదు. జులై నెలలో కాస్త వర్షం పడినప్పటికీ పంటల సాగుకు అవసరమైన అంతగా నేల తడవలేదు. ఇక సెప్టెంబర్‌లో ఎండలు మండిపోయాయి. దీంతో వ్యవసాయ శాఖ కందుకూరు సబ్ డివిజన్‌లో సాగు నాలుగో వంతుకు పడిపోయింది. వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖలో ఈ సబ్ డివిజన్లో ఖరీఫ్ సాధారణ సాగు 2817 హెక్టార్లు కాగ వర్షాభావం వల్ల 763 హెక్టార్లలో విత్తులు వేశారు. ప్రత్యేకించి పత్తి సాగు సున్నాకి పడిపోయింది. సాధారణంగా ఈ సబ్ డివిజన్లో 418 హెక్టార్లలో పత్తి సాగు చేస్తారు. వేరుశనగ సాగు 384 హెక్టార్లకు దిగజారింది. వేరుశనగ సాధారణ సాగు 500 హెక్టార్లు. సజ్జ సాధారణ సాగు 200 హెక్టార్లు కాక 15 హెక్టార్లకే పరిమితమైంది. కంది సాగు పూర్తిగా తుడిచిపెట్టక పోయింది. ఈ సబ్ డివిజన్లో కంది సాగు 284 హెక్టార్లు. వలేటివారిపాలెం, లింగసముద్రం మండలాల్లోని మెట్టభూముల్లో వర్షాధారంగానే కంది సాగు చేస్తారు. ఈసారి వర్షం తక్కువ కావడంతో ఎవరు కంది సాగు చేయలేదు. కూరగాయల సాగు పడిపోయింది. కూరగాయల సాధారణ సాగు 173 హెక్టార్లు కాగా కేవలం మూడు హెక్టార్ల లోనే కూరగాయల సాగు చేశారు. వర్ష భావం దాటితో ఈ సబ్ డివిజన్లోని ఐదు మండలాల రైతులు నష్టపోయారు. ప్రత్యేకించి లింగసముద్రం మండలంలో ఈ నష్టం ఎక్కువ జరిగింది. వర్షాభావం వల్ల పంటల సాగు సాగక పోవడంతో సబ్ డివిజన్లో 2054 హెక్టార్ల వ్యవసాయ భూమి పడావుగా పడిపోయి ఉంది. ఇంత విస్తీర్ణంలో పంటల సాగు సాగకపోవడం వల్ల రైతులు 10 కోట్ల రూపాయలకు పైగా నష్టం పోయారు. హెక్టారుకి 50 రూపాయలు వేసుకున్న ఖరీప్ నష్టం 10 కోట్ల రూపాయలు కు పై మాటే. ఈ పరిస్థితులను కళ్లారా చూసినందు వల్లనే సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ఈ సబ్ డివిజన్‌ను కరువు ప్రాంతంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని ఇప్పటికే డిమాండ్ చేశారు. జిల్లా సమగ్ర అభివద్ధి సాధన కోసం సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ నాయకత్వాన సిపిఎం బందం కందుకూరు నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహించిన సంగతి తెలిసిందే.



నీరు లేకుండా కాలిగావున్న చెరువు

ప్రజా ఉద్యమాలలో

మహిళల భాగస్వామ్యం పెరగాలి

శ్రామిక మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి -యుటిఎఫ్ ఆధ్వర్యంలో మహిళా సదస్సు

మాట్లాడుతున్న కె ధనలక్ష్మి

ప్రజాశక్తి-నెల్లూరు

పాఠశాలల పరిరక్షణ, పాత పెన్షన్ విధానం అమలుకు యుటిఎఫ్ చేస్తున్న పోరాటాల్లో మహిళా ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయడంతోపాటు ప్రజా ఉద్యమాల్లోనూ వారి భాగస్వామ్యం పెరగాల్సిన అవసరముందని ఆంధ్రప్రదేశ్ శ్రామిక మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో యుటిఎఫ్ ఆధ్వరొయలో మహిళా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య వక్తగా హాజరైన ధనలక్ష్మీ మాట్లాడుతూ అధికార పక్షం అణిచివేతను మానుకోని ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టాలన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మద్యపాన నిషేధ హామీని అమలు చేయాల్సిందేనని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మతోన్మాదాన్ని ప్రోత్సహిస్తున్న, సమర్థిస్తున్న పార్టీలకు రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాల న్నారు.ప్రస్తుత సమాజంలో ప్రజలకు కావాల్సి సనాతన ధర్మం కాదని.. సమాన ధర్మం అని పేర్కొన్నారు. సదస్సుకు అధ్యక్షత వహించిన యుటిఎఫ్ నాయకులు బి శ్రీదేవి మాట్లా డుతూ మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదిం చడంతో సరిపోదని, అది 2024 నుంచే అమలు చేయాల న్నారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మణిపూర్‌లో జరగుతున్న దాడులను తీవ్రంగా ఖండిం చాలన్నారు. పాఠశాలల విలీనం వల్ల బాలికలు విద్యకు దూర మయ్యే ప్రమాదం ఉంద న్నారు. పాఠశాలల పరిరక్షణ, పాత పెన్షన్ విధానం అమలకు చేస్తున్న పోరా టాల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయ ప్రదం చేయాలన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్. నాగమణి మాట్లాడుతూ మహిళా హక్కులంటే మానవహక్కులే అన్న విషయాన్ని ప్రభుత్వాలు గుర్తించి పాలన సాగిం చాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్త శుద్ధి ఉంటే మహిలా చట్టాలను అమలు చేసేందుకు చర్యలు తీసు కోవాల న్నారు. ఉపాధ్యాయ ఉద్యమం తోపాటు సామాజిక ఉద్యమాల్లో మహిళలు అధిక సంఖ్యలో హాజరై ఉద్యమాలకు తోడ్పాటునందిం చాలన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు మాట్లాడుతూ లౌకిక రాజ్యాంగాన్ని పరిరక్షించుకొనేందుకు మహిళలు అందరూ ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వివి శేషులు, జివి చలపతి శర్మ మాట్లాడుతూ జిల్లాలో సారా వ్యతిరేక ఉద్యమం నుంచి అనేక ఉద్యమాలు నిర్వహించడంలో మహిళలు కీలక భూమికను పోషించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సదస్సులో మహిళా నాయకులు ఎస్‌కె సాజిత బేగం, వి.రమాదేవి, కె.భారతి, జిల్లా కోశాధికారి ఎ.మురళీధరరావు, జిల్లా కార్యదర్శులు కె.నాగిరెడ్డి, ఎన్.సురేంద్రబాబు, హెచ్ మోహన్ ప్రసాద్, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హాజరైన మహిళా ఉద్యోగులు

ఎంఎల్‌సికి అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణ నివాసి, అడ్వకేట్ ధూళిపాళ్ల రామకృష్ణకు వైద్య చికిత్స నిమిత్తం రూ.23,00,000 ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద ఎంఎల్‌సి తూమాటి మాధవరావు సిఫార్సు చేసి మంజూరు చేయించారు. ఈ విషయమై లబ్ధిదారుడు ధూళిపాళ్ల రామకష్ణ తూమాటి మాధవరావుని ఆదివారం కలిసి కతజ్ఞతలు తెలిపారు.

విషజ్వరంతో మహిళ మృతి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ ఓ మహిళ మతిచెందిన ఘటన తోటపల్లి గూడూరు మండలంలో చోటు చేసుకొంది. వివరాల మేరకు తోటపల్లి పంచా యతీ కామాక్షినగర్ ప్రాంతానికి చెందిన ఎంబేటీ మార్తమ్మ (70) డెంగ్యూ జ్వరంతో ఆదివారం మతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గత వారం రోజుల నుంచి జ్వ రంతో బాధపడుతున్న ఈమె ను చికిత్స కోసం కుటుంబ స భ్యులు ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆమె ఆరోగ్యం మెరు గుపడక మరింతగా క్షీణించింది. దాంతో ఆదివారం ఉదయం మతి చెందింది. మార్త మ్మకు భర్త, పిల్లలు ఉన్నారు. కూలి పనిచేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తోంది.మతి చెందిన మార్తమ్మ కు టుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మార్తమ్మ (ఫైల్)

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : పాత పెన్షన్ విధానాన్ని పున రుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ టీ చర్స్ ఫెడరేషన్ (ఏపిటిఎఫ్) డిమాండ్ చేసింది. ఆదివారం ఏపిటిఎఫ్ తోటపల్లి గూడూరు మండల శాఖ ఎన్నికలు జరిగాయి. రాష్ట్ర ఉపాధ్యక్షులు నక్కా సుబ్రహ్మణ్యం, నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి హజరత్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎస్, జీపిఎస్ లను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే 117 జిఓను రద్దు చేయాలని కోరారు. అనంతరం నిర్వహించిన యూనియన్ ఎన్నికల్లో మండల శాఖ అధ్యక్షులుగా ఎస్. రామ్మోహన్, ప్రధాన కార్యదర్శిగా ఎస్. వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

'టిఆర్‌ఆర్'లో స్పాట్ అడ్మిషన్లు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు టిఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 9వ తేదీ నుంచి 13 వరకు బిఎ, బి ఎస్సీ, బీ కాం. కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లు ఆన్లైన్లో జరుగుతాయని ప్రిన్సిపాల్, డాక్టర్ ఎం రవి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. స్పాట్ అడ్మిషన్ల ద్వారా చేరబోయే విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలకు రావాలని కోరారు. బి ఏ- పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్, స్పెషల్ ఇంగ్లీష్, బి ఎస్సీ- మ్యాథ్స్, ఫిజిక్స్, బాటనీ, కెమిస్ట్రీ, బీ కాం- కంప్యూటర్ కోర్సుల్లో ఖాళీలు ఉన్నట్లు తెలిపారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరులోని అంకమ్మ తల్లి దేవస్థానం పునర్నిర్మాణం కోసం శాసనసభ సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి సంకల్పించి భక్తుల సహకారంతో నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలకు దాతలు ఇంకా స్పందిస్తూనే ఉన్నారు. కొండ ముడుసు పాలెం గ్రామ నివాసి సోమినేని బ్రహ్మయ్య భార్య జ్యోతి అమ్మ వారిపై భక్తితో ఆదివారం అంకమ్మ తల్లి దేవస్థానం నందు నిర్వహణ కమిటీ సభ్యులైన మాదాల మాల్యాద్రి చేతుల మీదుగా. రూ 5,151 అందించారు.



చంద్రబాబుకు మద్దతుగా కొనసాగుతున్న దీక్షలు

కందుకూరులో..

ప్రజాశక్తి-కందుకూరు : చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కందుకూరులో టిడిపి కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 26వ రోజు కొనసాగాయి. నియోజకవర్గం పార్టీ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు నేతలు, కార్యకర్తలు ఆదివారం దీక్షలో కూర్చున్నారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ అభివృద్ధి చేస్తాడని జగన్‌కు అధికారం అప్పగిస్తే, రాష్ట్రాన్ని దోచుకుంటున్నాడన్నారు. కొత్త కంపెనీలను తీసుకురాకపోగా, ఉన్న కంపెనీలను రాష్ట్రం నుంచి వెళ్లగొడుతున్నాడని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వలేని దౌర్భాగ్యపు పరిస్థితుల్లో ఉన్నామన్నారు. ఉద్యోగుల సమస్యలను పట్టించుకోకుండా, వారు రోడ్లెక్కినప్పుడు మాత్రం అరెస్టులు, కేసులతో అణగదొక్కుతున్నారని విమర్శించారు. లోకేష్ యువగళం పాదయాత్ర దెబ్బకు వైసీపీ నేతల్లో వణుకు పుట్టిందన్నారు. అందుకే యాత్రను అడ్డుకోవడానికి అరెస్టుల డ్రామా మొదలుపెట్టారని నాగేశ్వరరావు తెలిపారు. ప్రజలంతా రాబోయే ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలని నాగేశ్వరరావు సూచించారు.

నెల్లూరు : నారా చంద్ర బాబు నాయుడుకి మద్దతుగా ఆదివారం రూరల్ నియోజకవర్గ పరిధిలోని 30,31వ డివిజన్లలోని రామకోటయ్య నగర్ లో సంఘీభావ సదస్సు నిర్వహించారు. రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం గడిచిన 9 ఏళ్లుగా నిత్యం ప్రజల్లోనే తామున్నామన్నారు. రాష్ట్రంలో ఏ సర్వేచేసినా తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కూటమి అధికారంలోకి వస్తుందని, వైసిపికి ఘోర పరాభవం తప్పదని చెబుతున్నాయన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన 5 సంవత్సరాలో 20 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. ఏ రోజు వీధులలోకిరాని ఎన్.టి. రామారావు కుమార్తె నారా భువనేశ్వరి, లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి వీధులలోకి వచ్చి ఈ దుర్మార్గపు ప్రభుత్వంపై పోరాడుతున్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ చేపట్టిన సంఘీభావ సదస్సులో వేలాదిమంది ప్రజలతో కలిసి నల్ల బెలూన్లు ఎగరవేసి, నిరసన తెలిపారు. క్లస్టర్ ఇంఛార్జులు మన్నేపల్లి రఘు, జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, కనపర్తి గంగాధర్, 31వ డివిజన్ కార్పొరేటర్ బత్తల మంజుల, టీడీపీ నాయకులు బత్తల కష్ణ, కూకటి హరి, యానాదయ్య, పల్నాటి మస్తాన్ నాయుడు, ఆషిక్, పల్నాటి ఉమామహేశ్వర్ నాయుడు, అమ్మినేని ప్రసాద్ నాయుడు, ఖాదర్ బాషా, దొరసానమ్మ, కరీమా, మొబీనా, నాగమణి, సత్తజ్, కామాలుద్దీన్, రాజ్ కుమార్, కర్నాల రమేష్, షణ్ముగం, త్యాగి, అమతలింగం, నాగేశ్వర రావు, శ్రీనివాసులు రెడ్డి, విగ్నేశ్వర రావు, విజయకుమార్ రెడ్డి, అజయ్, సురేష్, సుబ్బరాయుడు ఉన్నారు.

నెల్లూరు రూరల్లో నల్లబెలూన్లతో నిరసన వ్యక్తం చేస్తున్న ఎంఎల్‌ఎ శ్రీధర్‌రెడ్డి, తదితరులు

'జిపిఎస్' ప్రతులు దగ్ధం

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా సిపిఎస్ రద్దు చేయకుండా ,జిపిఎస్ విధానాన్ని తీసుకురావడాన్ని నిరసిస్తూ జిపిఎస్ ప్రతులను తగలబెట్టే కార్యక్రమాన్ని బిటిఎ ఉపాధ్యాయ సంఘం నిర్వహించింది. ఆదివారం నగరంలోని విఆర్‌సి సెంటర్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ఈ కార్యక్రమం నిర్వహించారు. బిటిఎ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్ మాట్లాడారు. బి టి ఏ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి మాస ప్రసాద్ , బి టి ఏ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి మాల్యాద్రి, రాష్ట్ర కార్యదర్శి మనోజ్ కుమార్ , కొమ్మల కష్ణయ్య ,జిల్లా నాయకులు రాజశేఖర్, మల్లికార్జున , వంగల్లు వెంకటేశ్వర్లు , హరి, రవి , మాల్యాద్రి ,సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

జిపిఎస్ ప్రతులు దగ్ధం చేస్తున్న దృశ్యం

చెరువులో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కందుకూరు : చేపల వేటకు వెళ్ళి కందుకూరు ఉప్పు చెరువులో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. పట్టణంలోని లుంబిని వనం నకు చెందిన షేక్ ఖలీల్ బాషా (53) చేపల వేటకు వెళ్ళి ప్రమాదవశాత్తు ఉప్పు చెరువులోమునిగి మృతి చెందాడు. సమాచారం అందిన వెంటనే కందుకూరు అగ్ని మాపక శాఖ కేంద్ర కార్యాలయ అధికారి బి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సిబ్బంది హుటా హుటిన సంఘటన స్థలానికి వెళ్లి మతుని కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఎట్టి కేలకు మృతదేహాన్ని రాత్రి బయటికి తీసారు. అగ్ని మాపక శాఖ కేంద్ర కార్యాలయ సిబ్బంది టి సుబ్బరాజు, జి రమేష్ , కే అజయ్ కుమార్, కే రమేష్, సిహెచ్ శీను పాల్గొన్నారు.

కంటిచూపుపై అవగాహన

నెల్లూరు : మధుమేహం కంటిలోని అన్ని భాగాలపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని, కంటి కండరాలు, కార్నియా, లెన్స్, రెటీనా, కంటికి సంబంధించిన నాడీ వ్యవస్థ, కను రెప్పలు తదితర భాగాలకు సంబంధించిన వ్యవస్థ పూర్తిగా కుంటుబడిపోతుందని మెడికవర్ వైద్యశాల ఫిజిషియన్ డాక్టర్ సింధూ రవీంద్రరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మెడికవర్ వైద్యశాలలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో ప్రజల జీవనశైలి లో అనూహ్యమైన మార్పులు చోటు చేసుకోవడం ,పని ఒత్తిడి ,ఆహారపు అలవాట్లు వలన చిన్న వయస్సులోనే మధుమేహం వ్యాధితో బాధపడుతుంటారన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడం వలన మధుమేహం, డయాబెటిక్ రెటినోపతి యొక్క సమస్యలను తగ్గించడం సాధ్యమౌతుందన్నారు.

'ఎపిడబ్ల్యుజెఎఫ్' జిల్లా అడహాక్ కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-నెల్లూరు

ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా అడహాక్ కమిటీ ఎన్నికైంది. స్థానిక ఇందిరాభవన్‌లో ఆదివారం ఆ సంఘం జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కొలగట్ల సుధాకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సభ్యులు జర్నలిస్టుల సమస్యలపై మాట్లాడారు. జర్నలిస్టులపై ఇటీవల దాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో నిర్వహించాల్సిన ఉద్యమాలు, జిల్లా మహాసభ నిర్వహణ, నియోజకవర్గాల వారీగా కమిటీల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించారు. అనంతరం కొలగట్ల సుధాకర్ (ఎస్‌టివి), పి.బాలకృష్ణ (ప్రజాశక్తి) , కె.కోటేశ్వరరావు (ప్రజాశక్తి), శ్రీధర్ (డి.డి ఛానల్), బాలు (సూర్యా), సిహెచ్.వి.భువనేశ్వర్ (ప్రజాశక్తి), జయరాజ్ (ఛానల్-9), శ్రీనివాసులు (టి.వి-5), సునీల్ (ఎన్-3),టి.వెంకటేశ్వర్లు (ప్రజాశక్తి), కె.నారాయణ (ప్రజాశక్తి), ఎన్. కోటేశ్వ రరావు (ప్రజాశక్తి),కె.బ్రహ్మానాయుడు (ప్రజాశక్తి), రామచంద్రారెడ్డి (ప్రజాశక్తి), మల్లికార్జున (ప్రజాశక్తి), ఆర్ విజయ్‌కుమార్ (ఎస్‌టివి), చలపతి (ఎస్‌టివి), హనుమంతరావు (ఎస్‌టివి)18 మంది సభ్యులతో అడహాక్ కమిటీని ఎన్నుకున్నారు.

డాక్టర్ బిందు మీనన్‌కు పురస్కారం

ప్రజాశక్తి-నెల్లూరు : ఈ నెల 7న నేషనల్ అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్స్ 63వ వార్షిక సమావేశంలో ప్రొఫెసర్, డాక్టర్ బిందు మీనన్‌కు నేషనల్ అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్స్‌లో ప్రతిష్టాత్మకమైన ఫెలోషిప్‌ను అందుకున్నట్లు తెలిపారు. ఆదివారం అపోలో వైద్యశాలలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ ఆరోగ్యానికి సంబంధించిన విషయాలలో ప్రభుత్వానికి రాజ్యాంగేతర, చట్టబద్ధత లేని సలహా సంస్థ. ఎన్ఎఎంఎస్ యొక్క ఫెలోషిప్ ఆమె అకడమిక్ ఎక్సలెన్స్, పరిశోధన, ప్రచురణలు, కాన్ఫరెన్స్‌లలో ప్రదర్శన, సైంటిఫిక్ కమిటీలో పదవుల్లో ఉంటూ సమాజ సేవ కోసం ప్రొఫెసర్ బిందు మీనన్ చేస్తున్న సేవలను గుర్తుగా ఈ పురస్కారం అందుకున్నట్లు తెలిపారు. ఈ పురస్కారాన్ని ఎంతో ప్రసిద్ధి గాంచిన నేషనల్ అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఇండియా), దాని ఎక్రోనిం, ఎన్ఏఎంఎస్ సంస్థ నుంచి స్వీకరించినట్లు తెలిపారు. ఫెలో షిప్‌ను కర్నాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ ఇతర ప్రముఖులు ప్రొఫెసర్. ఎస్‌పి సింగ్ బఘెల్ రాష్ట్ర-ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి, భారత ప్రభుత్వం, డాక్టర్ జితేంద్ర సింగ్ రాష్ట్ర మంత్రి - సైన్స్ అండ్ టెక్నాలజీబీ భారత ప్రభుత్వం ఎన్ఎఎంఎస్ అధ్యక్షుడు డాక్టర్ సరిన్ చేతుల మీదుగా స్వీకరించినట్లు తెలిపారు.

యశ్వంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి -పొదలకూరు : పొదలకూరు మండలం, లింగంపల్లి గ్రామానికి చెందిన డేగా యశ్వంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా ఆదివారం జరుపుకున్నారు. ఆయన తాత పొదలకూరు సమితి ప్రెసిడెంట్‌గా డేగా పిచ్చిరెడ్డి పనిచేశారు. తండ్రి డేగా భక్తవత్సల్ రెడ్డి పొదలకూరు మేజర్ పంచాయతీలో చురుగ్గా రాజకీయాల్లో ఉండేవారు. దీంతో యశ్వంత్ రెడ్డి కి చిన్నప్పటి నుండి రాజకీయాలంటే ఎక్కువ మక్కువ కలిగింది. ఆయన అభిమాన నాయకులు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. యశ్వంత్ రెడ్డి ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. తాత వారసత్వాన్ని అందిపుచ్చుకున్న యువ నాయకుడు యశ్వంత్ రెడ్డి పేదలకు తన వంతు సాయం చేయాలన్న ఆకాంక్షతో రాజకీయాల్లోకి వస్తున్నారు. ఆయన పుట్టిన రోజు సందర్భంగా పట్టణంలోని నరసారెడ్డి కాలనీలో వున్న అనాథాశ్రమం లో వద్ధులకు అన్నదానం, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. హ్యాపీ బర్తడే యంగ్ లీడర్ అంటూ అందరూ శుభాకాంక్షలు తెలిపారు. బోగోలు భాస్కర్‌రెడ్డి, షేక్ జమీర్, యశ్వంత్, కొంగి గణేష్, ఆశీర్వాదం, బద్రి, వెంకటేష్, రాధయ్య, పెం చలయ్య, స్వామి, శ్రీను, సురేంద్ర, సాంబయ్య, మనోహర్, సుల్తాన్, జహీర్ ఉన్నారు.



బహిరంగ చర్చకు సిద్ధం : తూమాటి

ప్రజాశక్తి-కందుకూరు

టిడిపి దీక్షలపై వైసిపి ఎంఎల్‌సి తూమాటి మాధవరావు మాజీ ఎంఎల్‌ఎ దివి శివరాంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆదివారం ఆయన ఇక్కడ మాట్లాడారు. దివి శివరాం మాట్లాడిన బహిరంగ చర్చకు సిద్ధమేనా అన్న ప్రశ్నకు జవాబు ఇస్తూ అంబేద్కర్ బొమ్మ సెంటర్లో చర్చకు రెడీ అన్నారు. 2007 జరిగిన మున్సిపల్ ఎన్నికలకు రూ. 30 లక్షల రూపాయలు కౌన్సిలర్ అభ్యర్థులకు తాను ఇచ్చానన్నారు. తాను ఏ పార్టీలో ఉన్న విలువలతో కూడిన రాజకీయం చేస్తానన్నారు. దిగజారుడు రాజకీయం చేయనన్నారు. వైసిపి పాలనలో జరిగిన అభివద్ధికి బహిరంగ చర్చకు సిద్ధమే అని ఆయన సవాల్ విసిరారు. తెలుగుదేశం పార్టీ తనకు రాజకీయ భిక్ష పెట్టిందని శివరాం అనడంలో వాస్తవం లేదన్నారు. టిడిపి కోసం తాను పనిచేశానని చెప్పారు. టిడిపి ఎన్టీఆర్ జాతీయ అవార్డు గతంలో ఇస్తూ వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆపివేయడంతో ఆ అవార్డును కొనసాగించడం కోసం తాను రూ. 10 లక్షలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ విషయం తెలిసిన అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అవార్డును కొనసాగించాలని చెప్పాడన్నారు. ఎన్టీ రామారావు అంటే తనకు అభిమానమని, చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీని నడిపే విషయంలో జరుగుతున్న తప్పులు కారణంగానే తాను బయటకు వచ్చానన్నారు. ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి వెంట నడుస్తున్నానని మాధవరావు చెప్పారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌సి తూమాటి

ప్రతిఒక్కరూ భగత్‌సింగ్‌లా పోరాడాలి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ : స్వాతంత్ర్య సమర యోధుడు భగత్ సింగ్‌లా ప్రతిఒక్కరూ పోరాటం చేసి టిడిపిని గెలిపించి నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేయాలని మాజీ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. 4, 6, 7వ డివిజన్లో ఆదివారం టిడిపి నూతన కార్యాలయాలను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం కార్యకర్తలతో ఏర్పాటుచేసిన కార్యాచరణపై చర్చించారు. టిడిపి విజయం కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలన్నారు. చంద్రబాబును అండగా నిలిచి దీక్షలను కొనసాగించాలన్నారు. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని రాబోయే ఎన్నికల్లో టిడిపికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే ఏకైక నాయకుడు నారా చంద్రబాబు నాయుడేనని అన్నారు. వైసిపి ప్రభుత్వం అభివృద్ధి మరిచి అరాచకాలతో పాలన సాగిస్తుందన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు మామిడాల మధు, అన్నపూర్ణ, నారాయణ, మాల్యాద్రి పాల్గొన్నారు.

పిల్లలకు నగదు అందజేత

ప్రజాశక్తి-కావలి : వెంగళరావు నగర్లోని సేవాసంస్థ కార్యాలయంలో ఆదివారం ఆ సంస్థ సంరక్షణలో ఉన్న 28మంది పిల్లలకు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు బియ్యం, పిల్లల పేర్లపై పోస్టాఫీసులో ప్రతినెలా రూ.1000 నగదు జమ చేస్తున్న పాస్ పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆనంద్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ టి.మాధవి లత, డాక్టర్ కె.ఆనంద్‌కుమార్ చెల్లెలు పేద పిల్లల సంరక్షించడం అభినందనీయమని డాక్టర్ టి.మాధవిలత పేర్కొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆనంద్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ టి.మాధవి లత, డాక్టర్ కె.ఆనంద్ కుమార్ చెల్లెలు నాగేశ్వర, సంస్థ సభ్యులు గంధం ప్రసన్నాంజనేయులు, ఎమ్‌వివిఎన్ ప్రసాద్ రావు, నెలటూరి శివప్రసాద్ రెడ్డి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మాట్లాడుతూ నేటివరకు పేదపిల్లల సంరక్షణ బాధ్యత తీసుకొని ప్రతినెలా సహాయం అందజేస్తున్న దాతలు డాక్టర్ బి రాజేంద్ర ప్రసాద్ - రాధ దంపతులకు, సామ్ సదాన్స్ - అమృత సదాన్స్ దంపతులకు, డాక్టర్ బి సతీష్ - డాక్టర్ పి ఉషారాణి దంపతులకు, డాక్టర్ పి శ్రీధర్ - డాక్టర్ కె రూప్ని దంపతులకు, డాక్టర్ కె ఆనంద్ కుమార్ - డాక్టర్ టి మాధవి లత దంపతులకు, డాక్టర్ పి.పద్మజ, డాక్టర్ బెజవాడ వినీల్ - డాక్టర్ బెజవాడ సాల సర్వోష్ దంపతులకు, బి పిస్ అధినేత బెజవాడ ప్రకాష్ - శకుంతల దంపతులకు, పాద్రి.వెంకటేశ్వర్లు - ప్రమీల దంపతులకు, ఎమ్ నవీన్ కుమార్ - నిఖిల దంపతులకు, డాక్టర్ ఎమ్.జాన్సన్ రెడ్డి - శారీలు దంపతులకు, చిన్నారి దాత కె.సంజనా కృష్ణ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నాగేశ్వర, సంస్థ సభ్యులు గంధం ప్రసన్నాంజనేయులు, ఎమ్‌వివిఎన్ ప్రసాద్ రావు, నెలటూరి శివప్రసాద్ రెడ్డి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు.

పేదరికాన్ని నిర్మూలించాలి

ప్రజాశక్తి-కావలి : సమాజంలో పేదరికం అసమానతలు లేని సమాజ నిర్మాణానికి, పేదరిక నిర్మూలన కోసం ప్రజాస్వామిక వాదులు, పౌర సంస్థలు కృషి చేయాలని ప్రముఖ సామాజిక ఉద్యమ కార్యకర్త ఎ.ఎల్.ఆదినారాయణరెడ్డి పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాతలు, స్వాతంత్ర్య సమరయోధులు కలలు కన్న నవ సమాజ నిర్మాణానికి ప్రజాప్రతినిధులు అధికారులు స్వచ్ఛంద సంస్థల ప్రజలను చైతన్యపరిచి ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించడానికి నిరంతరం కృషి చేయాలని కోరారు. భారతదేశంలో ఎంతోమంది సంఘ సంస్కర్తలు సామాజిక దుర్నీతులపై పోరాడి, ప్రజాస్వామ్య వ్యవస్థ పరిపుష్టం కావడానికి కృషి చేశారని తెలిపారు. నేడు అదే స్ఫూర్తితో భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, గాంధీజీ, లోక్ నాయక్, జయప్రకాశ్ నారాయణ, పుచ్చలపల్లి సుందరయ్య వంటి ఎందరో మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని అవినీతి తావులేని స్వచ్ఛమైన పరిపాలన అందించే విధంగా వ్యవస్థను నిర్మించాలని ప్రజాస్వామికవాదులు నిరంతరం సమాజాన్ని మేల్కొల్పాలని కోరారు.

సిఎంను ఇంటికి పంపుదాం..

ప్రజాశక్తి-కావలి : రానున్న 2024 ఎన్నికల్లో సిఎం జగన్‌ను ఇంటికి సాగనంపి, టిడిపిని గెలిపించుకుందామని మాలేపాటి సుబ్బానాయుడు పిలుపు నిచ్చారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసనగా, కావలి నియోజకవర్గ టిడిపి కార్యాలయం వద్ద కుటుంబ సభ్యులతో ఆదివారం "లేట్ నిరాహార దీక్షలు" టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు అధ్యక్షతలో జరిగాయి. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ ఈరోజుకి చంద్రబాబు నాయుడుని 30 రోజులుగా జైలులో ఉంచారని, కనీసం ఆయనకు జైలులో మంచి వసతులు కూడా కల్పించకుండా కక్ష సాధింపుతోనే ఈ ప్రభుత్వం వ్యవహరించడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో గొట్టిపాటి రామ, బొట్లగుంట శ్రీహరి నాయుడు, మంచాల ప్రసాద్, శివకుమార్, సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి మండల విస్తృత సమావేశం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండల వైసిపి విస్తృత సమావేశాన్ని మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరయ్య ఆధ్వర్యంలో ఆదివారం బోగోలు సచివాలయంలో నిర్వహించారు. కార్యక్రమానికి మండలంలోని వైసిపి సర్పంచులు, జెడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు నాయకులు పాల్గొన్నారు. టిడిపి పార్టీ నుండి వైసిపి పార్టీలోకి చేరిన ఎన్ఎస్ యాదవును ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి కాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెంచలయ్య, అంకులయ్య, రమణయ్య, మేకల శ్రీనివాసులు, ఏ కె సుందర్ రాజ్, రాయి సందీప్ యాదవ్ ,జి శ్రీనివాసులు, నాయబ్ రసూల్, మాలకొండ రెడ్డి, ఉదయ్ కుమార్ తోటపల్లి సాగర్, పాపయ్య, సాల్మన్ రాజ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉదయభాస్కర్ అంత్యక్రియలు

ప్రజాశక్తి-కావలి : కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లె ఉదయ భాస్కర్(65) అంత్యక్రియలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కాగా ఆయన శనివారం గుంటూరులో అనారోగ్యంతో తుది శ్వాస విడిచారు. ఆయన మృతదేహాన్ని అదేరోజు సాయంత్రం కావలికి తరలించారు. అయనపదవి విరమణ తర్వాత గుంటూరు జిజిహెచ్ హాస్పిటల్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసి ఇటీవల రిటైర్ అయ్యారు. బాపట్లలో వారి కుటుంబం నివాసం ఉంటున్నారు. కావలి స్వగ్రామమైనందున అంత్య క్రియలు కావలిలో జరిపారు. విషయం తెలుసుకున్న ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, పట్టణ వైసిపి అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, శ్రీశైలం దేవస్థానం చైర్మన్ కేతిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కనుమర్లపూడి నారాయణ, మాజీ కౌన్సిలర్స్ కలికి శ్రీనివాస్ రెడ్డి, మాజీ గంధం ప్రసన్నాంజనేయులు గుడ్లూరు మాల్యాద్రి కుందుర్తి కామయ్య, కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ప్రభాకర్ నాయుడు, వైసీపీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయన కు ఘనంగా నివాళులు అర్పించారు. టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, తదితర టిడిపి నాయకులు, కావ్య కృష్ణారెడ్డి ట్రస్ట్ నిర్వాహకులు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి, పిఎబిసి డైరెక్టర్ గుండెమడుగుల దివాకర్, పట్టణంలోని పలువురు ఆయన పార్థీవ దేహానికి ఘనంగా నివాళులు అర్పించారు.

పోలీసుల సాయంతో తల్లి చెంతకు బాలిక

ప్రజాశక్తి-కోవూరు : తల్లి మందలించిందని తల్లిపై కోపంతో ఇల్లు వదిలి వెళ్లిపోయిన బాలిక పోలీసుల సాయంతో తల్లి చెంతకు చేరింది. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడారు. చిన్నపడుగుపాడు సుందర మహల్ సమీపంలో నివాసం ఉంటున్న విద్యార్థి శ్రీలాస్య గంగవరం వద్ద ఉన్న గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యనభ్యసిస్తుంది. ఈ విద్యార్థిని వాలీబాల్ ఆటలో ఉత్తమ ప్రతిభ చాటుతుంది. ఇటీవల తన వద్ద ఉన్న బంగారు చైను పోయింది. ఈ విషయాన్ని ఇంట్లో తల్లికి చెప్పడంతో తల్లి మందులించింది. సాయంత్రానికి చైన్ తీసుకురాకపోతే బాగుండదని తల్లి చెప్పడంతో అందుకు కంగారుపడిన విద్యార్థిని శ్రీలాస్య ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. ఎంతసేపటికీ బిడ్డ ఇంటికి రాకపోయే సరికి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు ఇంట్లోంచి వెళ్లిపోయిన విద్యార్థి గూడూరులో ఉన్న చెరువు దగ్గర టవర్ లోకేషన్ వచ్చింది. విషయం తెలుసుకున్న కోవూరు ఎస్‌ఐ రంగనాథ్ గౌడ్ గూడూరు సిఐకి సమాచారం ఇచ్చారు. అక్కడ గూడూరు పోలీసులు వెళ్లేసరికి అక్కడ నుంచి నుంచి వెళ్లిపోయి నాయుడుపేట టౌన్ పరిధిలో టవర్ లోకేషన్ రావడంతో అక్కడ టౌన్ సిఐకి సమాచారం ఇచ్చారు. అక్కడ కూడా ఆ విద్యార్థి లేకపోవడంతో మరోసారి రూరల్ లిమిట్స్‌లో టవర్ లోకేష్ వచ్చింది. అక్కడ తప్పిపోయి చివరకు ఏర్పేడు టోల్ ప్లాజా వద్దకు చేరుకుంది. అక్కడ నుంచి ఏం చేయాలో దిక్కుతోచక బస్సు దిగి నెల్లూరుకి బస్సు ఎక్కింది. నెల్లూరుకు వచ్చిన వెంటనే ఒక్కసారి ఫోన్ స్విచ్ ఆఫ్ అయిపోయింది. చివరిసారిగా నెల్లూరు ఆర్‌టిసి బస్టాండ్ వద్ద టవర్ లోకేషన్ రావడంతో నెల్లూరు ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర నైట్ రౌండ్‌లో ఉన్న మరో సిఐకి సమాచారం ఇచ్చారు. ఆ సమయంలో శ్రీ లాస్య వద్దకు వెళ్లిన పోలీసులతో తనకు బాగా ఆకలేస్తుందని ఏమైనా తెచ్చి పెట్టాలని కోరింది. దాంతో పోలీసుల మనసు చెల్లించి పోయింది. ఇంటిలో నుంచి వెళ్లిపోయిన విద్యార్థిని చదువుతోపాటు క్రీడలు పట్ల రాణిస్తూ ఖాళీ సమయాల్లో పార్ట్ టైం జాబ్ కూడా చేసుకుంటూ కుటుంబానికి చేయూతనిస్తుంది.

బంగారు తిలకం బొట్టు బహూకరణ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం జొన్నవాడ క్షేత్రంలో హైదరాబాద్ వాస్తవ్యులు పార్లపల్లి రవీంద్ర వాసవి దంపతులు శ్రీ కామాక్షితాయి అమ్మవారికి సుమారు 9 గ్రాములు 970 మిల్లీ గ్రాముల విలువైన బంగారు తిలకం బొట్టు భక్తితో సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మి సుబ్రహ్మణ్యం నాయుడు దంపతులు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీ విరుపావర్ఝుల గిరికృష్ణ, దాతలకు స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించి, ప్రత్యేక పూజలు చేయించారు.

అన్నదాతలను ఆదుకోవడమే లక్ష్యం

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి.సుధాకర్‌రాజు

ప్రజాశక్తి-నెల్లూరు

రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అమలు చేస్తూ అన్నదాతలను ఆదుకోవడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి.సుధాకర్ రాజు అన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచడం, ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్ఆర్ రైతు భరోసా, పిఎం కిసాన్ పథకం ద్వారా రైతన్నలకు అవసరమైన పెట్టుబడి సాయం ఏ తరహాలో చేస్తున్నారో ఆయన మాటల్లోనే..



ఇంటర్వ్యూ

ప్రశ్న. జిల్లా రైతాంగానికి వైఎస్ఆర్ యంత్ర సేవా పథకంలో ఎంత విలువ చేసే పరికరాలు కొనుగోలు చేసేందుకు అవకాశం ఉంది. ఆర్‌బికె గ్రూపులో కనీసం ఎంత మంది సభ్యులు ఉండాలి. సబ్సిడీ ఎంత శాతం లభిస్తుంది..?

జవాబు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్ఆర్ యంత్ర సేవా పథకంలో వ్యవసాయ పరికరాలు కొనుగోలు చేసుకొనేందుకు ఒక్కొక్క గ్రూపునకు రూ.15లక్షల నగదు అందజేస్తుంది. ఈ మొత్తంలో రైతులు 10 శాతం చెల్లించాలి. 40 శాతం బ్యాంకు రుణంగా అందజేస్తుంది. మిగిలిన 40 శాతం సబ్సిడీగా లభిస్తుంది. వైఎస్ఆర్ యంత్ర సేవా పథకంలో ఆర్‌బికె గ్రూపునకు అందజేస్తున్న రూ.15 లక్షల రుణం బ్యాంకెడ్ పద్ధతిలో లభిస్తుంది. ఒక్కొక్క గ్రూపులో కనీసం 5 మంది సభ్యులుండాలి. ఈ పథకంలో వ్యవసాయానికి వినియోగించే ట్రాక్టర్లు, కల్టివేటర్లు, రోటా వీటర్లు, బేలర్, స్ప్రేయర్లు, ట్రాక్టర్ ట్రక్కులు, లెవలింగ్ బ్లేడ్లు, డ్రోన్ పైలెట్స్, రెండు చక్రాలు కలిగిన ట్రైల వంటి పరికరాలను కొనుగోలు చేసుకోవచ్చు.

ప్రశ్న. జిల్లాలో సిసిఆర్‌సి కార్డులు ఎంత మంది కౌలు రైతులకు అందజేశారు. ఈ కార్డులు తీసుకోవాల్సిన కౌలు రైతులు ప్రభుత్వానికి ఏయే పత్రాలను చూపాల్సి ఉంటుంది..?

జవాబు. జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో దాదాపుగా 30 వేల 300 మంది కౌలు రైతులకు సిసిఆర్‌సి (క్రాప్ కల్టివేటర్ రైట్స్ కార్డ్) జిల్లా వ్యవసాయ శాఖ పంపిణీ చేసింది. అక్టోబరు నుంచి రబీ సీజన్ ప్రారంభం అవుతుంది. ఈ రబీ సీజన్‌లో సిసిఆర్‌సి కార్డుల సంఖ్య పెరిగేందుకు అవకాశం ఉంది. క్రాప్ కల్టివేటర్ రైట్స్ కార్డ్ పొందేందుకు కౌలు రైతులు భూ యజమాని నుంచి నిరభ్యంతర పత్రాన్ని, సర్వే నెంబర్‌కు సంబంధించిన కాగితాలను రెవెన్యూ శాఖ అధికారులకు అందజేయాల్సి ఉంటుంది. సిసిఆర్‌సి కార్డు కాలపరిమితి 11 నెలలు మాత్రమే. కౌలు రైతులకు కేవలం తాము పండించిన పంట మీద మాత్రమే హక్కు ఉంటుంది. సాగుబడి చేస్తున్న భూమిపై ఎటువంటి హక్కు ఉండదు. సిసిఆర్‌సి కార్డులు తీసుకున్న కౌలు రైతులు తమ పంట సాగుబడి చేసేందుకు అవసరమైన నగదును బ్యాంకుల నుంచి రుణం తీసుకొనే అవకాశం ఉంది. జిల్లాలో ఒక లక్షా 72 వేల 300 ఎకరాల్లో రైతులు అగ్రికల్చర్, సెరికల్చర్, హార్టికల్చర్ పంటలు సాగుబడి చేస్తున్నారు.

ప్రశ్న. జిల్లాలో వైఎస్ఆర్ రైతు భరోసా పథకంలో ఎంత మంది రైతులకు లబ్ధి చేకూరుతుంది. కౌలు రైతుల సంఖ్య ఎంత. అటవీ భూములు సాగుబడి చేస్తున్న రైతులు ఎంత మంది, భూ యజమానులైన రైతులు ఎంత మంది..?

జవాబు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అమలు చేస్తున్న వైఎస్ఆర్ రైతు భరోసా పథకంలో, పిఎం కిసాన్ పథకంలో అటవీ భూములను సాగుబడి చేస్తున్న రైతులకు, కౌలు రైతులకు, భూ యజమానులైన రైతులకు అందరికి కలుపుకొని ఒక్కొక్క రైతు కుటుంబానికి రూ.13,500 అందజేస్తుంది. వైఎస్ఆర్ రైతు భరోసా, పిఎం కిసాన్ పథకంలో జిల్లాలో 2 లక్షలా 17 వేల 662 మంది రైతాంగానికి ప్రభుత్వం రూ.293.8 కోట్ల నగదు పంపిణీ చేసింది. 2,14,667 మంది భూ యజమానులైన రైతులకు, అటవీ భూముల్లో వ్యవసాయం చేస్తున్న 245 మంది రైతులకు, 2750 మంది కౌలు రైతులకు లబ్ధి చేకూరింది.

రీసర్వేతో భూ సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి-సీతారామపురం

సర్వే చేపడుతున్న అధికారులు

జగనన్న శాశ్వత భూ హక్కు - భూ రక్ష కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న భూ సర్వేతో గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలు, రైతుల మధ్య తగాదాలు పరిష్కారం అవుతాయని తహశీల్దార్ ఎం వి కె సుధాకర్ బాబు తెలిపారు. ఆదివారం సీతారామపురం మండలంలోని నారాయణమ్మపేట రెవెన్యూ పరిధిలో జగనన్న భూ రక్ష కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని రైతుల మధ్య తగాదాలు లేకుండా భూసర్వే ఎంతో ఉపయోగపడు తుందని రైతులు వారి వద్ద ఉన్న ఆధారాలతో భూ సర్వే కార్యక్రమంలో అధికారులకు చూపిస్తే వాటిని పరిశీలించి రైతులకు హద్దులను కొలతలను వేసి త్వరలో భూహక్కు పత్రాలను అందజేస్తామని అందువల్ల గ్రామాలలో రైతుల మధ్య వివాదాలు లేకుండా ఉంటాయన్నారు. కాబట్టి రైతులు రెవెన్యూ సిబ్బందికి సహకరించి భూ సర్వేలో పాల్గొని లబ్ధి పొందాలని ఆయన కోరారు.

కోడిపందేల స్థావరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని కాంచెరువు గ్రామ సమీపంలో నిర్వహిస్తున్న కోడిపందేల స్థావరంపై ఆదివారం ఎస్‌ఐ విజయ్ శ్రీనివాస్ తన సిబ్బందితో కలసి దాడులు నిర్వహించారు. గ్రామ సమీపంలో కోడిపందేలు నిర్వహిస్తు న్నారని సమాచారం అందడంతో తన సిబ్బందితో సంఘట న స్థలానికి వెళ్లి దాడులు చేపట్టారు. ఈ దాడుల్లో 10మంది జూదరులను అదుపులోకి తీసుకొని 15 బైకులు, 10 కోళ్ళు, రూ.7వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

'కాకర్ల' ఉచిత వైద్య సేవలు

ప్రజాశక్తి-ఉదయగిరి

దుత్తలూరు మండలం ఏసీ కాలనీ సెంటర్ కట్టకింద పల్లి దిగ్గినేని వెంకటరామయ్య ఇంటి వద్ద ఆదివారం 138వ రోజు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ సంజీవని ఆరోగ్య రథంతో అనారోగ్య సమస్యలు ఉన్న గ్రామస్తులకు ఉచితంగా వైద్యం పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. 125మందిని డాక్టర్లు వివిధ ఆరోగ్య సమస్యలకు చికిత్స అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం టిడిపి ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ వైద్య శిబిరాన్ని సందర్శించి ఎన్‌టిఆర్ సంజీవని ఆరోగ్య రథంతో అందిస్తున్న వైద్య సేవలను గ్రామస్తుల నుండి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయనను అభినందించి మరిన్ని ఉన్నత శిఖరాలు చేరాలని అందుకు ప్రతి ఒక్కరి ఆశీర్వాదాలు దీవెనలు అందిస్తామన్నారు. ముందుగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై నల్ల జెండాలతో గ్రామస్తులతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

చంద్రబాబును విడుదల చేయాలి

ప్రజాశక్తి-కలిగిరి : కలిగిరిలోని పెద్దపాడు గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే విడుదల కావాలని గ్రామశక్తి పోలేరమ్మకు 101 టెంకాయలు కొట్టే కార్యక్రమాన్ని మాజీ ఎంఎల్‌ఎ బొల్లినేని వెంకట రామారావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం రాజకీయ దురుద్దేశంతోనే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్టు చేసి రిమాండ్ విధించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో పెద్ద కొండూరు సర్పంచ్ హజరత్ బాబు, బొల్లినేని రామారావు, టిడిపి మల్ల కన్వీనర్ బుజ్జి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కాకు మహేష్, వెంగప్ప నాయుడు, స్వర్ణ కొండయ్య, వేణు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నేడు కావలికి సిపిఎం పాదయాత్ర

ప్రజాశక్తి-కావలి రూరల్

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా సమగ్ర అభివృద్ధి సాధనకై చేపట్టిన పాదయాత్ర సోమవారం సాయంత్రం 6 గంటలకు కావలికి చేరుతుందని అనంతరం ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌లో సభ జరుగుతుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పసుపులేటి పెంచలయ్య ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాదయాత్ర అక్టోబర్ 2న గుడ్లూరు మండలం చేవూరు గ్రామంలో ప్రారంభమై కందుకూరు, వల్లేటి వారిపాలెం, లింగసముద్రం, కొండాపురం, కలిగిరి, జలదంకి, మండలాలు పలు గ్రామాలలో తిరుగుతూ 8వ రోజు సోమవారం కావలికి చేరుతుందన్నారు. పట్టణంలోని ప్రజలు, ప్రజాతంత్రవాదు లు, సిపిఎం కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

మృతుడి కుటుంబానికి మేకపాటి పరామర్శ

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిధిలోని దుర్గంపల్లి గ్రామానికి చెందిన బకీరు వెంకటాద్రి 30 గత కొంతకాలంగా లివర్ సంబంధిత వ్యాధితో అనారోగ్యానికి గురై ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి దుర్గంపల్లి గ్రామంలోని మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. చిన్న వయసులో అకాల మరణం చెందడం తనను కలిసి వేసిందన్నారు. ఆయనవెంట మండల కన్వీనర్ సిఎం ఓబుల్ రెడ్డి, సిఐ గిరిబాబు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

నూతన వైద్య విధానాలపై అవగాహన

మాట్లాడుతున్న డాక్టర్ ప్రభాకర్‌నాయుడు

ప్రజాశక్తి-కావలి : 'డాక్టర్ మాలినీదేవి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్' సౌజన్యంతో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ (గ్రామీణ వైద్యులు) వెల్ఫేర్ అసోసియేషన్ కావలి డివిజన్ సభ్యులకు ఆదివారం హాస్పటల్ సమావేశ మందిరంలో డివిజన్ అధ్యక్షులు పివి రమణయ్య అధ్యక్షతన "నూతన వైద్య విధానాల" పై అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని సీనియర్ వైద్యులు డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయు డు ప్రారంభించి మాట్లా డుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలకు అన్నివేళలా అందుబాటు లో ఉంటూ ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ సేవలు ఎంతో అభినందనీయమని కొనియాడారు. తక్కువ సమయంలో ప్రారంభిం చిన డాక్టర్.మాలినీదేవి మల్టీస్పెషాల్టి హాస్పిటల్లో అత్యాధునిక వైద్య సౌకర్యాలు ప్రజలకు అందు బాటులో ఉన్నాయ న్నారు. అత్యాధునిక వైద్య సదుపాయాలతో తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ బత్తిన నరేంద్రబాబు, డాక్టర్ గొట్టిపాటి మాలినీదేవి ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. వారి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. డాక్టర్ నరేంద్ర బాబు, డాక్టర్ మాలినీదేవి మాట్లాడుతూ ల్యాప్రోస్కోపీ వైద్య విధానం ద్వారా పేషెంట్‌కు కోత, కుట్లు, రక్తస్రావం లేని, హాస్పిటల్లో ఎక్కువ రోజులు ఉండాల్సిన అవసరం లేని, అత్యాధునిక శాస్త్ర చికిత్స అని, ఈ సర్జరీ ద్వారా పేషంట్ తక్కువ సమయంలో కోలుకొని, తన దైనిందిన కార్యక్రమాల్లో పాల్గొనవచ్చని, ఇటువంటి అత్యాధునిక పరికరం తమ హాస్పిటల్లో అందుబాటులో ఉందని తెలిపారు. డివిజన్ న్యాయ సలహాదారులు పొట్లూరు శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అందుబాటులో ఉన్న పిహెచ్‌పిలు ప్రథమ చికిత్స అందిస్తూ అత్యవసరమైన కేసులను దగ్గర్లోని స్పెషాలిటీ హాస్పిటల్‌కు రిఫర్ చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ శాఖవరపు వేణుగోపాల్, డివిజన్ గౌరవాధ్యక్షులు షేక్.ఖాదర్ బాషా, డివిజన్ గౌరవ సలహాదారు ఎం.మాలకొండారెడ్డి, డివిజన్ నాయకులు చలపతిరావు, జిలాని బాషా 80 మంది సభ్యులు పాల్గొన్నారు.

డాక్టర్లకు సత్కారం

ప్రజాశక్తి-కావలి : పట్టణంలోని గుండె మడుగుల దేవదానం మెమోరియల్ హాస్పిటల్‌లో ఆదివారం టి.వి.ఎస్. ట్రస్ట్ చైర్మన్ తోట.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కావలి పట్టణ ప్రముఖ వైద్యులు, మాజీ కావలి మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడును, డాక్టర్ ఎన్.శివకుమార్‌ని శాలువాలతో ఘనంగా సత్కరించారు. తదుపరి డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు చేతులమీదుగా వికలాంగులు, వృద్ధులకు చీరలు, పంచెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్.ప్రభాకరనాయుడు మాట్లాడుతూ టి.వి.ఎస్. ట్రస్ట్ చైర్మన్ తోట.వెంకటేశ్వర్లు తన తండ్రి తోట.వెంకట శేషయ్య జ్ఞాపకార్థం 2019 సంవత్సరంలో ట్రస్ట్ నెలకొల్పి కావలి పట్టణం, పరిసర ప్రాంతాలలో నిరంతరం సేవలందిస్తున్నారన్నారు. కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక అధ్యక్షులుగా కూడా కావలి పట్టణం, పరిసర ప్రాంతాల్లోని ప్రజలలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో డాక్టర్ ఎన్.శివకుమార్, పట్టణ జెవివి కోశాధికారి టి.సుబ్బరామశర్మ, కొండాపురం మండల జెవివి అధ్యక్షులు సిహెచ్. రమణయ్య, 'జాగో' సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్.జమీర్, ట్రస్ట్‌సభ్యులు చెరుకూరి.ప్రభాకర్ రావు, అమిరిశెట్టి.హాజరత్తయ్య, పి.వి.ఎన్.సుధాకర్ రావు, అలహరి. రామారావు, వికలాంగులు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

మాతమ్మకు ప్రత్యేకపూజలు

ప్రజాశక్తి-కలిగిరి : మండలంలోని అనంత పురం గ్రామంలో ఉన్న మాతమ్మ అమ్మవారికి రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవి రెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన టీవీ మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి మాతమ్మ ఆలయంలో పూజలు చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. చిన్నప్పటి నుంచి అమ్మవారిని దర్శించు కుంటున్నానని తెలియజేశారు. అమ్మవారి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపిపి మెట్టుకూరు శిరీష, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వైసిపిలో విభేదాలు

ప్రజాశక్తి-సీతారామపురం

మాట్లాడుతున్న వైసిపి నేత నేలటూరి అబ్రహం

సీతారామపురం మండల వైసిపిలో విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. మండల స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు పార్టీ బాధ్యతలు, వివిధ పదవులలో ఉన్న సుమారు 8వేలకు పైగా నాయకులతో రాబోయే ఎన్నికలకు దిశా నిర్దేశం చేయడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదివారం సమావేశం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆ కార్యక్రమంలో పాల్గొనడానికి నిర్ణయించిన ప్రత్యేక ఆహ్వానితులకు ఇప్పటికే ప్రత్యేక పాసులను ముఖ్యమంత్రి కార్యాలయం నుండి జారీ అవ్వగా క్షేత్రస్థాయిలో అర్హులైన ఆహ్వానితులకు పాసులు అందలేదని ఆవేదన చెందుతున్నారు. అందులో భాగంగా సీతారామపురం వైస్ ఎంపిపి నేలటూరి సారమ్మకు పాసులు అందజేయడం గానీ సమాచారం అందించడం గానీ చేయలేదని ఆమె భర్త మాజీ ఎంపిపి నేలటూరి అబ్రహం ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో సమావేశం ఏర్పాటు చేసి నియోజకవర్గంలో వైసిపిలో జరుగుతున్న ఎద్దు పోకడను ఒంటెద్దు పోకడను ఆయన దుయ్యబట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తాను ఎంపిపిగా ఐదు సంవత్సరాలు పాటు పని చేశానని నిజాయితీగా నిబద్ధతతో ఎలాంటి అక్రమ అవినీతి అక్రమాలకు పాల్పడకుండా ప్రజలకు సేవ చేసి, తదనంతరం కాంగ్రెస్ పార్టీ వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై అక్రమ కేసులను పీటి 16 నెలలు జైలులో ఉంచితే 16 నెలలపాటు వేలాంగణి మాత మాలవేసి జగన్మోహన్ రెడ్డి క్షేమంగా విడుదల కావాలని వెలాంగణి మాత దేవాలయాన్ని దర్శించుకున్నానన్నారు. పార్టీ పుట్టుకప్పటి నుండి పనిచేస్తున్న తమలాంటి వ్యక్తులకు నేడు సరైన గౌరవం దక్కడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబంలోని సభ్యురాలికి వైస్ ఎంపిపి పదవిని కట్టబెట్టారే కానీ ఎక్కడ సరైన గౌరవం గుర్తింపు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత వర్గానికి చెందిన వారమనే చిన్నచూపు చూస్తున్నారని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దళితులకు పెద్దపీట వేసి రాజ్యాధికారం కట్ట పెడుతుంటే ఉదయగిరి నియోజకవర్గంలో మాత్రం దళిత నేతలను నాయకులను అణచివేసి ఓ వర్గానికి మాత్రమే అధికారం కట్టపెట్టడం సరైన పద్ధతి కాదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల వారిని దగ్గరకు చేరుస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తుంటే ఉదయగిరి నియోజకవర్గంలో మాత్రం ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ వర్గీయులను పూర్తిగా పక్కన పెట్టి కేవలం ఓ సామాజిక వర్గానికి మాత్రమే పదవులు అధికారం కట్టబెట్టడం దారుణమన్నారు.

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

ప్రజాశక్తి-అనంతసాగరం

రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలను స్థాపించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. సీతారాంపురం మండలం బసినేనిపల్లి గ్రామంలో బయల్దేరిన జిల్లా సమగ్ర అభివృద్ధి పాదయాత్ర 6వ రోజు మండలంలోని లింగంగుంట, పాతదేవరాయ పల్లి, ముత్తుకూరు, కొత్తపల్లి, మినగల్లు రేవూరు, శంకర్ నగరం గ్రామాల మీదుగా దేపూరు గ్రామం వద్ద పాదయాత్ర ఆదివారం ఆత్మకూరు మండలంలోకి ప్రవేశించింది. పాదయాత్రను ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కటారి అజయ్‌కుమార్ మాట్లాడుతూ మండలంలో సోమశిల జలాశయం ఉన్న కరువు మండలంగానే ఉందన్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత జిల్లాల పునర్విభజనలో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఉన్న పరిశ్రమలన్నీ తిరుపతి జిల్లాకి వెళ్లిపోవడంతో ప్రస్తుతం జిల్లాలో ఒక్క పరిశ్రమ కూడా లేదన్నారు. జిల్లాలో 20కి పైగా మండలాలు కరువు మండలాలుగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఒక్క పరిశ్రమ లేకుండా లేకపోవడంతో యువతకు ఉద్యోగ అవకాశాలు లేక ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్తున్నారన్నారు. వలసల నివారణకు ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాలలో పరిశ్రమలు తీసుకొని వచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. జిల్లాకు వరప్రసాదిగా ఉన్న సోమశిల జలాశయం గతంలో వచ్చిన భారీ వర్షాలకు పూర్తిగా జలాశయం కింది భాగం అయిన అప్రాన్ పూర్తిగా దెబ్బతిందని, వరదలు వచ్చి రెండు సంవత్సరాలు అయినా ఇంతవరకు సోమశిల జలాశయాన్ని పూర్తిస్థాయిలో మరమత్తులు చేయకపోవడం దుర్మార్గమన్నారు. నవంబర్, డిసెంబర్‌లలో భారీ వర్షాలు గానీ కురిస్తే సోమశిల జలాశయ పరిస్థితి ప్రమాదంలో పడుతుందన్నారు. దానివల్ల జిల్లా రైతాంగానికి, జిల్లా ప్రజలకు సాగు, తాగునీరుకు ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. ఆత్మకూరు నుంచి సోమశిలకు వెళ్లే రోడ్డు పూర్తిస్థాయిలో దెబ్బతిన్న ఇంతవరకు రోడ్డుకు మరమ్మతులు చేయకపోవడం జగన్మోహన్ రెడ్డి పరిపాలనకు నిదర్శనమన్నారు. మండలంలో భారత్ మాల పేరుతో వస్తున్న జాతీయ రహదారిలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన రేటును ప్రకటించి రైతుల వద్ద నుంచి భూములు తీసుకోవాలని కోరారు. అలాకాని పరిస్థితుల్లో భూములు కోల్పోతున్న రైతులతో కలిసి సిపిఎం పార్టీ పోరాటం నిర్వహిస్తుందన్నారు. కరువు మండలాల్లో ప్రజలకు ఉపాధి హామీ పనులను వంద రోజుల నుండి రెండు వందల రోజులకు పెంచి కనీస కూలి రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో పోటీ చేసే నాయకులను ఈ సమస్యలపై ప్రజలు నిలదీసి అడగాలి కోరారు. అలాగే దేశంలో బిజెపి అధికారం వచ్చిన తర్వాత మైనార్టీలపై, దళితులపై విపరీతమైన దాడులు చేస్తూ వారిని చిత్రహింసలకు గురిచేస్తుందన్నారు. ఈ ఫాసిస్టు విధానాలు ఉన్న బిజెపిని కేంద్రం నుండి దింపాలన్నారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపికి మద్దతు ఇచ్చే ఏ రాజకీయ పార్టీకైనా ప్రజలు తమ ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. అలాగే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి ఎలాంటి సహాయం చేయకున్నా వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు బిజెపితో చెలిమి కోసం ఆత్రుత పడుతూ కేంద్రం తీసుకొచ్చే ప్రజా వ్యతిరేక విధానాలకు మద్దతిస్తున్నారన్నారు. కావున ప్రజలు రాబోయే ఎన్నికల్లో పైవిషయాలన్నీ గుర్తించి ఎంఎల్‌ఎగా, ఎంపిగా పోటీ చేసే అభ్యర్థులను నిలదీసి అడగాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, వ్యకాసం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంట లక్ష్మీపతి, జి.నాగేశ్వరరావు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నరసింహ, సిపిఎం మండల కార్యదర్శి అన్వర్ బాషా, మండల కమిటీ సభ్యులు డాక్టర్ సుబ్బరాయుడు, వేము పెంచలయ్య, ఉప్పలపాడు మస్తాన్, భనికా మండల అధ్యక్ష కార్యదర్శులు రహమతుల్లా, మీరాముద్దీన్, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆరిఫ్, స్కూల్ స్వీపర్స్ యూనియన్ నాయకులు సరసమ్మ, బేబమ్మ తదితర నాయకులు పాదయాత్రలో పాల్గొన్నారు.

సోమశిల ఉత్తర కాలువ పనులు వెంటనే ప్రారంభించాలి

ప్రజాశక్తి-కలిగిరి : జిల్లా సమగ్రాభివృద్ధి కోసం సిపిఎం చేపట్టిన పాదయాత్ర ఆదివారం 7వ రోజు కలిగిరి నుంచి జలదంకి మండలానికి ప్రారంభమైంది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ పదికి పైగా మండలాలు వందల గ్రామాలు వేల ఎకరాలు నీళ్ల లేక కరువుతో విలవిల లాడుతున్నాయన్నారు. జిల్లాలోని కందుకూరు నియోజకవర్గం ఉదయగిరి నియోజకవర్గాలలో ప్రజలకు సాగు, తాగునీరు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన ప్రత్యేక నిధులు కేటాయించి సోమశిల ఉత్తర కాలువ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసులు, గండవరపు శేషయ్య, ఎస్కే రెహానా బేగం, మస్తాన్ బి, పసుపులేటి పెంచలయ్య, తాళ్లూరు మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

పెంచిన ధరలు తగ్గించాలి : సిపిఎం

ప్రజాశక్తి-జలదంకి : ప్రభుత్వం పెంచిన ధరలు తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని సిపిఎం డిమాండ్ చేసింది. జిల్లా సమగ్ర అభివృద్ధిని కోరుతూ సిపిఎం తలపెట్టిన పాదయాత్ర ఆదివారం సాయంత్రం కలిగిరి నుండి జలదంకి మండలంలోకి ప్రవేశించింది. చిన్నక్రాక ఎస్‌సి కాలనీ సెంటర్లో కొనసాగిన పాదయాత్రలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం పెంచిన కరెంటు ఛార్జీలను వెంటనే తగ్గించాలన్నారు. పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలతో పాటు నిత్యవసర వస్తువుల ధరలు కూడా తగ్గించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం తలపెట్టిన పాదయాత్రకు చిన్న క్రాకలో అపూర్వ ఆదరణ లభించింది. గ్రామంలో తిష్ట వేసిన పలు సమస్యల గురించి సిపిఎం నాయకులు దృష్టికి తీసుకువెళ్లారు. వినతి పత్రం కూడా అందజేశారు. తాగునీటికి తంటాలు పడుతున్నామని ఆవేదన వెలిబుచ్చారు. కాలువలు సైడ్ కాలువలు లేనందువలన రోడ్లపై మురుగుచేరి దుర్గంధం వెదజల్లుతుందని వాపోయారు. అనంతరం అక్కడనుండి బయల్దేరిన పాదయాత్ర బృందం 9వ మైలులో రాత్రికి బస చేసింది. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు శేషయ్య, రహనా బేగం, సిపిఎం సీనియర్ నాయకులు తాళ్లూరు మాల్యాద్రి, గ్రామ రైతు సంఘం నాయకులు వైద్యుల వెంకటస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం కమిటీ సభ్యులు వట్టికాల చంద్రయ్య, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.